

# నా కథ

**- పిల్లలమర్రి కృష్ణ**

అప్పుడు నాకు సరిగ్గా తొమ్మిదేళ్లనుకుంటా; నాలుగో తరగతి చదువుతున్నా. ఇంకా పెద్ద మనిషిని కాలేదు. మధ్యాహ్నం బడినుంచొచ్చేసరికి ఇల్లంతా హడావిడిగా కనిపించింది. ఎవరో నలుగురు కొత్తమనుషులు కుర్చీల్లో కూర్చొని చాయ్ తాగుతున్నారు. వాళ్లు నన్ను చూడగానే ఒకరికొకరు చెవిలో ఏదో గుసగుసగా మాట్లాడుకుంటున్నారు. మా అమ్మ నన్ను తన దగ్గరికి తీసుకొని, ఒళ్లో కూర్చోబెట్టుకొని "అమ్మా! ఆ అబ్బాయి నీకు నచ్చాడా? అతన్ని పెళ్లి చేసుకుంటావా?" అని అడిగింది- వయస్సులో వున్న ఓ కుర్రాడివైపు వేలెత్తి చూపిస్తూ...

అతడివైపు చూశాను. అతనూ నావైపు ఓ కోర చూపు విసిరాడు. నాకేం జవాబు చెప్పాలో తెలియలేదు. సర్వసాధారణంగా పెద్దలు మేనత్త కొడుకుల్ని చూపిస్తూనో, పక్కింటివాళ్లను చూపిస్తూనో "ఇతన్ని పెళ్లి చేసుకుంటావా? అతన్ని పెళ్లి చేసుకుంటావా?" అని ఆటపట్టిస్తుంటారు గదా? మా అమ్మకూడా నన్ను ఏడిపించడానికి అలా మాట్లాడుతుందేమోననుకొని "ఛీ! పోమ్మా!!" అంటూ లోపలికి తూనీగలా పరుగెత్తాను మామూలుగా అందరిలా సిగ్గుపడుతూ.

ఆ రోజు మధ్యాహ్నం బడికి పంపించలేదు. సాయంత్రం దాకా వారిమధ్య, మా అమ్మ మధ్య ముచ్చట్లూ, బేరసారాలూ జరిగాయి. ఆ అబ్బాయి మాటి మాటికీ నావైపు తొంగితొంగి చూడడం నేను ఆ చూపుల్ని తప్పించుకొని తిరగడంతోనే సరిపోయింది.

తెల్లారి బడికిపోయాక నా తోటి స్నేహితురాళ్లు "నీ పెళ్లెప్పుడే" అని ఏడిపిస్తుంటే ఊరికే ఆటపట్టిస్తున్నారనుకున్నాను గానీ ఓ పదిరోజుల తర్వాత స్కూలు మాన్పించేసరికి నిజంగానే నాకు పెళ్లి చేస్తున్నారని నిర్ధారణకొచ్చాను.

అప్పట్లో 'పెళ్లి' అంటే ఏమిటో తెలియని నాకు పెళ్లిచేస్తుంటే 'ఈ పెళ్లి చేసుకోనని గానీ చేసుకుంటానని గానీ ఏమీ చెప్పలేకపోయాను. మా అమ్మ చెప్పినట్లే విన్నాను, ఆడాను.

"ముహూర్తం టైమయ్యింది. తొందరగా అమ్మాయిని తీసుకురండి" పురోహితుని మాటలు వినగానే నా గుండె ఝల్లుమంది.

మా అమ్మ నన్ను పెళ్లి మండపంలోకి తీసుకెళ్లడానికి గదిలోకి వచ్చింది. అద్దంముందు బొమ్మలా కూర్చున్న నన్నుచూసి "అచ్చం శ్రీమహాలక్ష్మిలా వున్నావే" అంటూ నా నుదుటిమీద ముద్దుపెట్టి తనెంతగానో మురిసిపోయింది. తనతోపాటే నేనూ మురిసిపోయాను. నా బుగ్గన దిష్టిచుక్క పెట్టి నన్ను పెళ్లిపందిట్లోకి తీసుకుపోయింది.

పెళ్లిపందిట్లో జనాన్ని చూసి హడలెత్తిపోయాను. బాబోయ్ ఇంతమందా! ఊరిబయట వాగులో నేనూ నా స్నేహితులూ కలిసి ఇసుకతో బొమ్మరిల్లు కట్టుకునేవాళ్లం. బొమ్మలపెళ్లి చేసేవాళ్లం. ఇసుకనే తలంబ్రాలుగా చల్లి ఆశీర్వదించేవాళ్లం.

మా బొమ్మలపెళ్లికి రమ్మని పెద్దవాళ్లని చేయిపట్టుకొని బ్రతిమిలాడినా "ఛీ! పో!!" అంటూ దూరంగా నెట్టేసేవాళ్లు. కానీ, ఇపుడు ఒక్క కబురుతో వచ్చివాలిన వాళ్లను చూస్తుంటే ఒళ్లు మండిపోయింది. "వుండు, మీ పని రేపు చెబుతా" అనుకొని పీటలమీద కూర్చున్నాను. పెళ్లికి వచ్చినవారంతా ఒకరిచెవిలో మరొకరు గుసగుసలు పెట్టుకోవడం నాకు స్పష్టంగా వినిపించింది.

"ఈవిడకేం పోయేకాలమొచ్చింది. పట్టుమని పదేళ్లయినా నిండని పసిపిల్ల గొంతు కోస్తున్నారు" మా అమ్మ గురించి ఒకావిడ.

"ఇది మనుషుల పెళ్లా? లేక బొమ్మల పెళ్లా?" మరొకావిడ కాస్త గట్టిగానే అంది.

ఆమె మాటలు నా అమ్మ చెవిలో పడ్డట్లున్నాయి.

"కాదు. గాడిదల పెళ్లి. చూస్తే చూడండి, లేకపోతే లేదు" ఆవిడ చెంప చెళ్లుమనిపించేలా సమాధానమిచ్చింది.

ఆమె మరో మాట మాట్లాడితే ఒట్టు.

మా అమ్మ నోటికి కళ్లెం వేసేవాళ్లు ఆ ఊళ్లో ఎవరూ లేరు. ఒకవేళ ఎవరైనా ఆ సాహసం చేయడమంటే కొండమీది నుంచి దొర్లుకొస్తున్న గుండ్రాళ్లకు అడ్డంగా నిలబడడమే!

...ఇలా ఒక్కొక్కరూ ఒక్కో మాటంటుంటే నాకు పెళ్లిపీటల మీది నుంచి లేచిపోవాలనిపించింది. కానీ అంతలోనే నా మనసు మరోవిధంగా మారింది. 'మా అమ్మ నా క్షేమం కోరుతుంది గాని గొంతు కోయడమేమిటి?'

"లోకులు కాకులు. మనం మంచిగా బ్రతికితే ఏడుస్తారు. చెడిపోతే నవ్వుతారు" అని మా అమ్మ తరచూ నాతో చెప్పేమాటలు గుర్తుకొచ్చాయి. వీళ్లంతా మా అమ్మ సంతోషాన్ని చూసి ఓర్వలేక కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని నన్ను నేనే సంభాళించుకొని అలాగే కూర్చున్నాను.

'మాంగల్యం తంతునానేనా...' పురోహితుని ఆజ్ఞమేరకు నా మెడలో మూడుముళ్లు పడ్డాయి.

పెళ్లయిపోయింది. తమ బాధ్యత తీరిపోయిందన్నట్లుగా చేతులు దులుపుకున్నారు పెద్దలు. అప్పుడే తెరుచుకున్న 'సంసారం' అనే పుస్తకంలో ఏం రాయాలో తోచక మూగగా నిలిచిపోతారు . నేనుమాత్రం నా జీవితపుస్తకంలో "చాయ్ సరిగ్గా చేయలేదని మొదటిసారిగా మా అత్తచేతిలో మొట్టికాయ తిన్నాను" అని రాసుకున్నాను.

మా ఇంట్లో మా వారితోపాటు మా అత్త, మామ, ఆడబిడ్డ, ఐదుగురు మరుదులు కలిసి మొత్తం పదిమంది సభ్యులం. రోజూ కోడి కూయకముందే లేచి, ఇల్లూ వాకిలీ ఊడ్చి, నాలుగు 'శేర్ల' బియ్యాన్ని కుండలో వండాలి. ఆ తరవాత మూటెడు బట్టల భరతం పట్టాలి.

ఆరోజుల్లోనూ, ఈరోజుల్లోనూ కోడళ్లని బాధ

పెట్టడం అత్తలకు అలవాటే. దీనికి పెద్ద కారణ మంటూ ఏమీ వుండదు. వారికదో సరదా! నన్ను కూడా మా అత్త ఏదో ఒకసాకుతో నా వీపును విమానంమోత మోగించేది. నేను రోజూ మా వారికి చాయ్ ఇచ్చిరావడానికి గదిలోకి వెళ్లినపుడు, ఆయన చాయ్ గ్లాసును పక్కకు పెట్టి, నా చేతుల్ని తన చేతుల్లోకి తీసుకొని ప్రేమగా నిమురుతూ, గాజుల గలగలను వింటూ నా బుగ్గలపై బలవంతంగా ముద్దు పెట్టుకునేవారు. నాకేమీ అర్థంగాక దిక్కులు చూస్తూ నిలబడిపోయేదాన్ని. ఓసారి మా అత్త ఆయన చేతల్ని గమనించి "చూడు నాయనా! అమ్మాయింకా పెద్దమనిషి కాలేదు. వయసొచ్చిందాకా కాస్త ఓపికపట్టు" అంది. తల్లి మాటతో మావారు మెలికలు తిరిగిపోయాడు. సిగ్గుతో ఆయన శరీరమంతా కుంచించుకుపోయింది.

"నువ్వు నడవ్వే నంగనాచి" అంటూ నన్ను బయటికి లాక్కొచ్చింది. మరో నాలుగేళ్ల తర్వాత మూలకూర్చున్నాను. కొన్నిరోజుల తర్వాత తెలిసింది. మా అత్తగారి మాటలతో ఆయనెందుకలా సిగ్గుపడిపోయాడోనని. తర్వాతర్వాత నేనూ సిగ్గుపడడం నేర్చుకున్నాను. ఎప్పుడూ మావార్ని "ఇదుగో" అని పిలిచే నేను క్రమక్రమంగా "ఏవండీ" అని పిలవనారంభించాను. ఫలితంగా మాకో ప్రత్యేకమైన గదీ... ఆ గదిలో పట్టెమంచమూ... రాత్రిల్లు అలకలూ, కులుకులూ... "ఏంటా ఇకఇకలూ, పకపకలూ..." అంటూ మా అత్త కసుర్లూ, విసుర్లూ...

## మరో షబానాను కాలేను!



అంటూందట టబ్బూ. ఎందుకో తెలుసా? టబ్బూ చాలా సెన్సిటివ్ నటి కనుక. అపెటిట్ చిత్రనిర్మాతలంతా-గుల్జార్ నుంచి గోవిందని హలానీవరకూ-ఆమెతో పని చేశారు కాని, టబ్బూ మాత్రం దీపామెహతాను ఆకర్షించలేకపోయింది. దీప తన చిత్రం 'వాటర్'లో టబ్బూను మూడో వితంతువుగా నటించమని కోరిందట. "ఆమె ఆఫీసునుంచి నాకు ఫోన్ వచ్చింది. ఆ తరువాత మళ్లీ ఏ విధమైన ప్రోగ్రెస్సూ లేదు" అని చెప్పింది టబ్బూ. టబ్బూ తన అందమైన తుమ్మెద రెక్కల్లాంటి శిరోజాలను తీసేసుకోగలదా? అంటే, "ఆ ప్రశ్న అడగాల్సింది నేనా చిత్రంలో నటించాలనుకున్నప్పుడు కదా!" అనేసింది టబ్బూ. నిజమే మరి! ఆమె టబ్బూయే కానీ, నందితాదాసో, షబానాఅజ్మీయో, హెగ్గిన్‌ఖంబట్టానో కాదు కదా! వీళ్లంతా సినిమాల్లోని పాత్రలకోసం శిరోముండనం చేయించుకున్నవారు!



ఓ రోజు పొద్దున గంజి వొంపడానికని అన్నంకుండను దింపబోతుంటే చేయిజారి అన్నం కుండ క్రింద పడింది. కుండ పగిలి ఒక్కసారిగా గంజంతా నా కాళ్ల మీదికి ఒలికింది. కుండ పగిలిన చప్పుడు విని హుటాహుటిన మా అత్త పొయ్యి దగ్గరకు పరుగెత్తుకొచ్చింది.

కాళ్లుకాలిన నన్ను పక్కకు జరిపేది పోయి "ఓసి నీమొహం మండా! బంగారం లాంటి కుండను పగులగొట్టావు గదే" అంటూ నా జుట్టు పట్టి వీపుమీద నాలుగు గుద్దులు గుద్దింది.

నేనసలే ఓవైపు కాలినమంటతో ఏడుస్తుంటే, మరోవైపు పుండుమీద కారం చల్లినట్లుగా, మూలిగేనక్కమీద తాటికాయ పడ్డట్లుగా మా అత్త నా వీపుమీద బాదేసరికి మరింతగా లబోదిబోమన్నాను.

కొద్దిసేపటికి ఇరుగూ పొరుగూ వారు పరుగెత్తుకొచ్చి మా అత్తను చెడామడా తిట్టి నన్ను ఆసుపత్రికి తీసుకుపోయారు.

డాక్టరు గారు పరీక్షచేసి, నా కాలుకు కట్టుకట్టి ఏవో కొన్ని మందులూ, ఆయింట్‌మెంట్లూ రాసిచ్చాడు. విశ్రాంతి తీసుకుంటే కొద్దిరోజుల్లో తగ్గిపోతుందని భరోసా ఇచ్చి ఇంటికి పంపించాడు.

ఇక్కడ జరిగిన విషయం మా అమ్మకెలా తెల్సిందో ఏమో! నేను దవాఖాన నుంచొచ్చేసరికి ఇంట్లో వాలింది. ఆ తర్వాత చాలాసేపు మా అమ్మకూ, అత్తకూ మధ్య యుద్ధం జరిగింది. మా అమ్మ నన్ను తనతోపాటు ఇంటికి తీసుకుపోయింది.

మా ఇంటికి పోయాక రాష్ట్రంలో వున్న ఆసుపత్రులన్నీ తిరిగాను. మరో ఏడాదికి గానీ నా కాలి నొప్పి పూర్తిగా నయమవలేదు. ఈ ఏడాదిలో మా అత్తగారింటికీ, మాయింటికి మధ్య రాకపోకలు జరగలేదు. నన్ను పంపించమని గానీ,తీసుకుపొమ్మని గానీ కబుర్లు రాలేదు. పంపలేదు.

కొన్ని రోజులతర్వాత మావారికి మరో పెళ్లైందనే వార్త తెలిసింది.

మా అమ్మ నెత్తీనోరు కొట్టుకొని భోరున ఏడ్చింది. మా అత్తను, మా వార్నీ తిట్టిపోసింది.

చేతులు కాలాక ఆకులు పట్టుకోవటమంటే ఇదే కాబోలు!

ఇంటిదగ్గరే ఒంటరిగా వున్న నన్ను భార్య చనిపోయిన ఓ పెద్దింటి ముసలాయన పెళ్లి చేసుకున్నాడు. ఆయన చాలా మంచివారు. నన్ను ప్రేమగా చూసుకుంటుండేవారు. ఆయనకున్న నలుగురు కొడుకులూ విదేశాల్లో స్థిరనివాసమేర్పరుచుకున్నారు. వాళ్లే అక్కడినుంచి నెలనెలా డబ్బు పంపిస్తుంటే హాయిగా బ్రతుకుతున్నాం.

మొదట్లో ఇంట్లో ఏమీతోచక నా చుట్టుప్రక్కల ఆడవాళ్లతో పరినాట్లకు, కోతలకు వెళ్లేదాన్ని. ఆయన వద్దన్నా కాలక్షేపం కోసం వెళ్తున్నానంటే ఊరుకున్నారు.

ఓ రోజు సాయంత్రం పొలం నుండి వచ్చేసరికి ఇంట్లో మా ఇద్దరి కొడుకులూ, కోడళ్లూ తండ్రితో మాట్లాడుతున్నారు. అప్పుడే అమెరికా నుండి వచ్చినట్లున్నారు.

"బాగున్నారా బాబూ?" వెనక నడుములోంచి చీర కుచ్చిళ్లను తొలగించి చీరను సర్దుకుంటూ అడిగాను.

"మేం ముందు ముందు ఇక్కడికి రావాలా వద్దా?" పెద్దకొడుకు ప్రశ్నించాడు.

"అదేం మాటలు బాబూ! ఏం జరిగింది?" కంగారుపడుతూ అడిగాను.

"మీరీ వయసులో హాయిగా వుండాలని మేం నెలనెలా డబ్బు పంపుతూనే వున్నాం కదా" అన్నాడిగాడు రెండోవాడు.

అవునన్నట్లుగా తలూపాను.

"మరెందుకు నువ్వీ కూలీపనికి పోతున్నావ్?

చాలకపోతే చెప్పండి. ఇంకా ఎక్కువ పంపు తాం"

"అబ్బే! అదేం లేదు బాబూ. ఏదో కాలక్షేపం కోసం..."

వాళ్లు మరో మాట మాట్లాడలేదు.

మరుసటిరోజు మధ్యాహ్నం వరకల్లా ఓ టీవీని తెచ్చిపెట్టారు. మా ఆయనలాగే ఆయన కొడుకులు కూడా మంచివారు. నన్ను పెళ్లిచేసుకుంటానని ఆయన తన కొడుకులకు ఉత్తరం రాయగానే హుటాహుటిన పరుగెత్తుకొచ్చి దగ్గరుండి మా పెళ్లి జరిపించి వెళ్లారు.

ఓసారి పక్కూర్లోని సంతకు నేనూ, మావారూ కలసి బయలుదేరాము. అక్కడ కూరగాయలు కొందామని బేరమాడుతుంటే ఎవరో ఒకావిడ నా వీపును గుద్దుకుంటూ వెళ్లింది. నేను కూరగాయల కుప్పమీదే బోర్లా పడబోయి గట్టిగా నిలదొక్కుకున్నాను. నాకు చిర్రెత్తుకొచ్చింది.

"ఎవతే అది" అనేమాట నా నోట్లోనే వుండిపోయింది. ఎదురుగా మా మాజీ అత్త!

"అత్తయ్యా బావున్నారా?" అప్రయత్నంగా నా పెదవి కదలింది.

మా వారు నాప్రక్కనే వున్నారు.

"ఆఖరికి ఈ ముసలోడు దొరికాడన్నమాట" మావార్ని మార్చి మార్చి చూస్తూ ఓ మాట అనేసి మూతి తిప్పుకుంటూ వెళ్లిపోయింది.

"ఎవరామె?" మా వారి ప్రశ్న.

"తెలిసినావిడ" గతాన్ని తవ్వదలుచుకోలేదు.

మరికొన్ని సంవత్సరాల తర్వాత...

మా వారికి ఒంట్లో బాగాలేకపోతే పట్నం ఆసుపత్రికి తీసుకెళ్లాను.

ఆయన లోపల డాక్టరుకు చూపించుకుంటుంటే నేను బయట కూర్చున్నాను. ఇంతలోనే ఒకావిడ నా దగ్గరకు వచ్చి "ఒదినా" అని పలకరించింది. నేనామెను సరిగ్గా గుర్తుపట్టలేదు.

"మీరు..."

"నేనొదినా కమలను..." తననుతాను పరిచయం చేసుకుంది. నాకు కొద్ది కొద్దిగా గుర్తుకొచ్చింది. ఆవిడ మా ఆడబిడ్డ.

"బాగున్నావా వదినా?"

"ఊ..." జవాబుగా చిన్నమాట.

అంతకుముందెప్పుడో మా అత్తగార్ని పలకరించినపుడు మాటవరసకైనా బదులు పలకకుండా నన్ను సూటిపోటి మాటల్తో అవమానించింది. కానీ ఇపుడు మా ఆడబిడ్డ తనే నన్ను గుర్తుపట్టి క్షేమసమాచారాలడుగుతుంటే నాకు చాలా ఆనందమేసింది. ఈవిడ కళ్లు నెత్తికెక్కకుండా భూమి మీదనే వున్నాయనిపించింది.

"ఇక్కడ...?" ఆవిడ ప్రశ్న.

"మా వారికి ఒంట్లో బాగాలేకపోతే తీసుకొచ్చాను..." మరి నువ్వు.." నేను కూడా అడిగాను.

"పెద్దన్నయ్యకు బాగాలేదు. అమ్మ నిన్ను ఇంట్లోంచి వెళ్లగొట్టినతర్వాత అన్నయ్యకు మరో



ఇంతదాకా ఖాన్లత్రయం రకరకాల అడ్వర్టయిజ్‌మెంట్లలో నటించారు, ఘనంగా ధనసంపాదనా చేశారు. కానీ అలా నటించని వాడు కాజోల్ భర్త అజయ్‌దేవగణ్ ఒక్కడే! తనకెన్ని కోట్లిచ్చినా తను అలాంటివాటిలో కనబడబోనని చెప్పాడు అజ్జూ. కాని ఇప్పుడో సంచలన వార్త వినిపిస్తూంది. అదేమిటంటే అజ్జూ కూడా ఓ అడ్వర్టయిజ్‌మెంట్లో నటించటమే కాదు, దానికి దర్శకత్వం కూడా వహిస్తున్నాడని. దీంతో అజ్జూ ఖాన్లకన్నా ఓ మెట్టు ఎత్తులో వున్నట్టేననుకుంటున్నారు. చూద్దాం, అదెంతటి సంచలనాన్ని కలిగిస్తుందో!

పెళ్లి చేసింది. ఆ వచ్చినావిడ మహారాక్షసి. అమ్మను జుట్టుపట్టి ఆడించింది. అన్నయ్యను కూడా నిలబెట్టి గజగజలాడించేది. అమ్మ నిన్ను ఎలా వణికించిందో ఆమె కూడా అమ్మను అలాగే వణికించింది. ఓసారి అత్తాకోడళ్లిద్దరూ జుట్లు పట్టుకున్నారు. ఆ తరువాత ఆవిడ ఎవరికీ చెప్పాపెట్టకుండా ఇంట్లోంచి వెళ్లిపోయింది. 'మా మొదటికోడలే మంచికోడలు' అని అప్పుడప్పుడూ అమ్మ నిన్ను గుర్తుకు తెచ్చుకునేది" తనే చెప్పుకుపోయింది.

నా ముఖంలో కాసింత గర్వం...

ఎప్పుడో నన్ను గాయపరిచిన గుండె నేడు పశ్చాత్తాపంతో దహించుకుపోతుందంటే నాలో చెప్పలేని సంతోషం.

"మరి మీ అమ్మ రాలేదేం?" అత్త అనే గౌరవం ఆవిడ కోల్పోయినందుకు 'మీ అమ్మ' అని కావాలనే సంబోధించాను.

"అమ్మ పోయి నాలుగేళ్లయ్యింది" ఆవిడ ముఖంలో విషాదం. అప్రయత్నంగా నాకు తెలీకుండానే విషాదం కమ్ముకుని రెండు కన్నీటి బొట్లు నేలరాలాయి.

"అన్నయ్య కూడా రోజూ నిన్ను జ్ఞాపకం చేసుకునేవాడు." మళ్లీ తనే అంది.

ఆయనమీద కొంచెం జాలి కలిగింది. ఆయనంత చెడ్డవారేమీకారు. కాకపోతే తల్లిచేతిలో కీలుబొమ్మ.

ఇంతలోనే లోపలినుండి మావారొచ్చారు. ఈసారి ఆయన 'ఎవరామె' అని ప్రశ్నించకుండానే నేనే నిజం చెప్పాలని ప్రయత్నించాను.

"ఈవిడ మా ఆడబిడ్డ. పాపం! మా అత్తయ్య పోయిందట. మా...వా... అదే వీళ్లన్నయ్యకు ఒంట్లో బాగాలేదట"

"ఊఁ..." ఆయన గొంతులో నిశ్శబ్దం. "ఇక వెళ్దామా" ఆయనకు అక్కడ నిలవబుద్ధి కాలేనట్టుంది.

సరేనన్నట్లు తలఊపి "వస్తాను" మా ఆడబిడ్డకు చెప్పాను.

"వదినా..." వెళ్తున్నా నన్ను ఒక్క కూతపెట్టి పిల్చింది.

నేను ఆగాను. నా దగ్గరకు పరుగెత్తుకొచ్చి "ఎక్కడుంటున్నారు?" అని అడిగింది.

"సిరిపురంలో రామాలయం వెనుక"

"మీ ఆయన పేరు?"

మా ఆయన పేరు చెప్పి బయలుదేరాను.

మేము ఇంటికి వచ్చిన సరిగ్గా పదిరోజులకు పోస్టులో ఓ కవర్ వచ్చింది. సాధారణంగా అమెరికాలో వుంటున్న మా కొడుకుల నుంచే ఉత్తరాలు వస్తుంటాయి. ఇదికూడా అక్కడినుంచే వచ్చిందనుకొని కవర్ చించిదానిలోవున్న కార్డుముక్కను బయటకు తీసి చూశాను. కార్డుమీద 'దశదిన కర్మ' అనే పేరు, నా మాజీభర్త ఫోటో ముద్రించి వున్నాయి.

మళ్లీ నా కంట్లో నీటిచెమ్మ.

ఆ కార్డును మా వారికి చూపించాను.

"ఇంతకూ ఏమని నిర్ణయించుకున్నావ్?" ఆరాం కుర్చీలో ఒరుగుతూ అడిగారు.

"మీరు అనుమతిస్తే..."

"సరే. కానీ వెంటనే వచ్చేయాలి"

మనుషుల మధ్యవుండే సంబంధాలు చాలా సున్నితమైనవి. కొందరి మనుషుల తాలూకు సంఘటనలు జీవితాంతం గుర్తుండిపోతాయి. అవి మంచైనా, చెడైనా సరే! మన శత్రువు కూడా మరణశయ్యపై పడివున్నాడంటే చివరిసారిగా చూసిరావాలనిపిస్తుంది. అప్రయత్నంగా వారిపట్ల జాలి కలుగుతుంది. ఇప్పుడు కూడా నా పరిస్థితి అదే. దానికి మావారు అనుమతియ్యటంతో ఆయన నాకు దేవుడిలా కనిపించారు.

అలా ఆ రోజు వెళ్లొచ్చాను.

ఇప్పుడు నా వయస్సు ఐదుపదులు దాటింది. మా వారూ, ఆయన తరపున వాళ్లూ, నా తరఫున వాళ్లూ అందరూ పోయారు. అమెరికాలో వుంటున్న కొడుకులు కూడా రావడం మానేశారు. వాళ్లనుంచి డబ్బు మాత్రం నెలనెలా అందుతూనే వుంది. ఒంటరిగానే బ్రతుకీడుస్తున్నాను.

"నీ జీవితంలో ఎన్ని కష్టాలు, నష్టాలొచ్చినా గుండ్రాయిలా ఇంకా నిబ్బరంగా వున్నావంటే బ్రతుకంటే నీదేనే" అని తెలిసిన ముసలమ్మలు అప్పుడప్పుడూ నాతో అంటూంటారు.

❋